

# ఫాన్స్

-శ్రీరంగం

నాలుగో నంబరు బస్‌స్టాప్ అసాధారణంగా రద్దీగా ఉంది యీ రోజు. పాన్ నములుతూ, చేతి సంచీలో టీ ఫ్లాస్క్ మోసుకుంటూ ధుక్తాయాసంతో బస్‌స్టాప్‌లో నిలబడ్డాను నేను ఈ సమయంలో సాధారణంగా ఎవ్వరూ ఉండరు. ఒకవేళ యీ స్టాప్ దగ్గర యిద్దరు కంటే ఎక్కువ కనిపించేరా బస్సు డ్రైవరు ఆపకుండా లాగించేస్తాడు. యే టైములో యీ టైములో రూటునించి వెళ్ళే బస్సులు జనంతో కిటకిటలాడుతూంటాయి కాబట్టి

ఈ రోజు ఆఫీసుకు ఖచ్చితంగా వొకగంట లేటు అవచ్చు అని అంచనావేసుకుని పేవ్‌మెంటు ప్రక్కగా నిలబడి అక్కడ నిలబడ్డ వాళ్ళను చూసేను

ఎర్ర చీరలో ఎర్రబ్లవుజ్‌లో తల్లో ఎర్ర గులాబీతో పెదాలు పువ్వురేకుల్లా అనహసంగా విచ్చుకుంటూ ఎప్పుడు బస్సు వస్తుందా అన్న ఎదురుచూపులతో కనబడింది ఆమె. వాళ్ళ గేళ్ళనించి నేను రోజూ ఈ టైముకి బస్‌స్టాపులో నిలబడ్తున్నా ఎప్పుడూ ఆమెని చూసినట్టు గుర్తులేదు అజంతా శిల్పంలా కాకపోయినా చూడముచ్చటగా ఉంది

ఆమెకు కొంచెం దూరంలో సిగరెట్టు రింగులు రింగులుగా వొదుల్తూ శంకరం కనిపించేడు. అతను చాలా ఉత్సాహంగా ఉన్నప్పుడే సిగరెట్టు వెలిగించి ఆ పొగతో అలాంటి ఫీట్లు చేస్తూంటాడు "ఏంటి శంకరం ఆఫీసులో ఉండవలసిన టైముకి యిక్కడ ఉన్నావేంటి?" అని అడిగేను.

శంకరం ఎదురుగుండా ఉన్న సెమీ గవర్నమెంటు ఆఫీసులో క్లర్కు. అతను ఎప్పుడూ ఏదో మిషతో ఆఫీసునించి బయటపడి ఆ బస్సు స్టాపుల్లో ఉంటాడనీ అతని కొలీగ్సుకి తెలుసు యిది అతను హాబీలా తయారుచేసుకున్నాడు అంటారు అతన్ని ఎరిగిన వారంతా

శంకరం నన్ను కాస్త యిబ్బందిగా చూస్తూ "లేదండీ గురూగారూ! యీ పదిగంటల బస్సులో మా మిత్రుడొకడు వస్తున్నాడు అతన్ని రిసీవ్ చేసుకోవాలనీ" అంటూ నసిగినట్టు చెప్పేడు.

లోకల్ బస్సులో వచ్చేవాళ్ళను రిసీవ్ చేసుకోవడం ఏమిటోయ్! అంటూ అడిగాలనుకున్నాను నేను అబద్ధం ఆడుతున్నావు అంటూ యింత డైరెక్టుగా చెప్పే మనిషిని అడిగి లాభంలేదు అదీ కాకుండా శంకరం కాస్త తేట దుడుకువాడు తిట్లలో రిసర్చీ చేసినట్టు కొత్త తిట్లు కొత్త రకంగా తిట్టడంలో దిట్ట అందుకే ఊరుకున్నా

చేతిలో నాజూకుగా వాకే ఒక పుస్తకంతో మామూలు మీసాల నూతన యవ్వన ప్రాంగణంలో-బెల్‌బాటమ్ పాంటుతో అడుగుపెట్టిన కాలేజీ స్టూడెంటు ఉషారుగా తెగహైరానపడి పోతున్నాడు అతని పెదాలనించి అతనికీ హృదయానికి వినపడే ప్రేమ పాటని హమ్ చేస్తున్నాడు అతని చేతిలో ఉన్న పుస్తకం రెండు చేతులలోకి తడవతడవకు మారుతుంది. పిల్లగాలికి మాటిమాటికి అల్లరి చేస్తున్న క్రాప్‌ని ప్రతీసారీ సవరించుకుంటూ తన ముఖాన్ని ఆ కనుపాపలలో (ఎర్రచీర) ఎలా చూసుకోవాలో అన్న దీర్ఘ ఆలోచనలో ఉన్నట్టున్నాడు.

**ఎర్రచీరలో ఎర్రబ్లవుజ్‌లో తల్లో ఎర్రగులాబీతో పెదాలు పువ్వురేకుల్లా అసహనంగా విచ్చుకుంటూ ఎప్పుడు బస్సు వస్తుందా అన్న ఎదురు చూపులతో కనబడింది ఆమె నాలుగేళ్ళనించీ నేను రోజూ ఈ టైముకి బస్ స్టాపులో నిలబడ్తున్నా ఎప్పుడూ ఆమెని చూసినట్టు గుర్తులేదు**

ఇతనికి కొద్ది దూరంలో కుర్తా పైజామాలో కవిలాగ ఉన్నాడు ప్రతీ నిముషానికీ వాచీ చూసుకుని బస్సు వచ్చే వైపు చూస్తూ చాలా ఆందోళన పడుతున్నాడు బస్సురాకపోవడం వల్లనించి.

వీళ్ళే కాకుండా యింకో నలుగురు ఆత్రుత పండిన ముఖాల్తో బస్సు లేటుల గురించి విమర్శిస్తూ యిలాంటి లేటుని దేశ జనాభాతో హెచ్చవేసి ఎన్నివేల గంటలు దేశం పోగొట్టుకుంటుందో అన్న బాధ ప్రకటిస్తున్నారు

ఆశల్ని నిరాశ చేస్తూ ఫుట్‌బోర్డునించి జారి పోతున్న వ్యక్తుల్ని పొదివిపట్టుకుని బస్‌స్టాప్ దాటి దూరంగా అప్పుడే ఆగింది బస్సు అందులోంచి బిడ్డలాంటి కుర్రాడొకడు అతి కష్టంమీద అందర్నీ తోసుకుని క్రిందికు దిగేడు క్రిక్కిరిసిన బస్సులో నలిగిపోయే దేమో అతని చొక్కా నలిగి అతని చెమటతోనూ తోటి పాసింజర్ల చెమటతోనూ తడిసి పోయింది

చొక్కా బొత్తాములు రెండు పెట్టుకో లేదేమో అతని ఎండిపోయిన ఛాతీ అందరికీ ప్రదర్శన యిస్తోంది ఆ కుర్రాడు ఒగుర్తూనే జేబులోంచి రుమాలు తీసి ముఖాన్ని తుడుచుకుని బస్‌స్టాప్‌లో నిలబడ్డ మా అందర్నీ వోసారి చూసి ప్రక్కనేవున్న కిళ్ళీ దుకాణం దగ్గరికెళ్ళి అద్దంలో హాట్‌గా ఎర్రచీర ప్రతిబింబాన్నే చూస్తున్న కిళ్ళీ కుర్రాడితో "చార్‌మినారు సిగరెట్టు" అన్నట్టున్నాడు.

అద్దంమీదనించి తలతిప్పి విసుగుముఖంతో మూడు పైసలలేదనా అన్న అర్థంగా చూసే చూపులతో "సిగిరెట్టు యిందా" అని కోపంతో యిచ్చి అద్దంవైపు తిరిగి తిరిగేడు కిళ్ళీకొట్టు కుర్రాడు

అగ్గిపెట్టే అన్నట్టున్నాడు చార్‌మినార్ తీసుకున్నతను యీసారి విసురుగా తలతిప్పి ఎర్రగా జేవురించినముఖంతో కొద్ది దూరంలో మేకు వెలుగుతూ వేలాడుతూన్న తాడు చూపించి "యింకేమైనాసార్?" అన్నాడు వ్యంగ్యంగా

అవసరం లేనట్టు తలూపి సిగరెట్టు వెలిగించుకుని కిళ్ళీకొట్టు పక్కనేవున్న హోటల్లో బస్‌స్టాప్ కనిపించేటట్టు కూర్చున్నాడు

రెండు నిండు బస్సులు ఆగకుండా వెళ్ళిపోయేయి యిరవై నిముషాలలో.

ఇంకా అరగంటదాకా మోక్షంలేదు. యీ జనాన్ని చూస్తే ఏ బసు డ్రైవరూ ఆపడు చేతులతో కళ్ళతో అర్థించినా ఎలా? అని దిగులు పడుతూన్న సమయంలో సగంఖాళీతో వచ్చి ఆగింది బస్సు









## నిశ్శబ్దం

అమెరికాలో వుంటున్నాడు అమర్ నాధ్. ఇండియాలో వుంటున్న భార్య అపర్ణకి తను మాట్లాడిన కేసెట్స్ పంపుతూ వుండేవాడు

అపర్ణ కూడా సమాధానంగా కేసెట్స్ పంపుతూ వుండేది.

అమర్‌నాధ్ తిరిగి వచ్చే సమయం దగ్గరయింది వస్తూ ఏం తీసుకురావాలో చెబుతూ ఓ కేసెట్ పంపించింది.

అవన్నీ తేవడం కుదరదన్నాడు అమర్‌నాధ్.

ఆ తరువాత అపర్ణ పంపిన కేసెట్ నిశ్శబ్దంగా తిరిగింది. ఏమీ మాట్లాడలేదు ఆమె.

-కిషన్ (హైదరాబాద్)

తేలికగా ఊపిరి పీలుస్తూ నా దిగులంతా మాయంకాగా ప్రసన్నవదనంతో పరిగెత్తి నంత స్పీడులో ఎక్కి కూర్చున్నాను హాయిగా వెనక్కివాలి అప్పటిదాకా విలబడ్డ అలసట పోగొట్టుకుంటూన్నా ఇంతలో బస్సు కండక్టరు బెల్లు ఇచ్చిన శబ్దం వినిపించింది. అందరూ ఎక్కకుండా కండక్టరు బెల్లు యిస్తాడేటి అని అనుకుంటూ వెనక్కి తిరిగిచూసేను. ఆమె వెనుకసీటులో కనిపించింది.

ఇంతమంది బస్‌స్టాప్‌లో ఉంటే నేనూ ఆమె నా బస్సుఎక్కింది అని ఆశ్చర్యంతో కిటికీలోంచి బస్‌స్టాప్‌వైపు చూసేను.

ఆశ్చర్యం! మాబస్సుకి ఎదురుగా వస్తూన్న బస్సునిచూసి సగంకంటే ఎక్కువ జనం రోడ్డుకి అటు తలవైపు పరిగెడుతూ నాకు కనిపించేరు.

శంకరం ఎవరికీ టిపిన్ చేసుకోకుండా ఆఫీసు గేటు దాటుతూ కనిపించేరు.

ఎవరో నా ప్రక్కన కూర్చున్నట్లనిపిస్తే తలతిప్పి చూసేను అతనే. యిద్దరూ బస్సులోంచిదిగి హోటల్లోదూరి తిరిగి ఆదేరూటు బస్సులో ఎక్కినతను

ఇక్కడి పాసింజర్లు ఉద్దరే మిగిలిన వాళ్ళంతా ఎర్రచీర ఫాన్స్ అని డ్రైవరుక్కి తెలిసిఉంటే నేను కిందనే ఆఫీసుకు వెళ్ళగలిగేవాణ్ణే-అని నాలోనేను వాపోతూ. యీకోజా లేటుకు ఆఫీసరుకి ఏం అర్థం చెప్పాలా అన్న ఆలోచనలో మునిగిపోయేను— ❋